క్లుప్తంగా

ఘనంగా ప్రతిష్ఠోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న పండితులు

ఉయ్యాలవాడ : మండలంలోని పుచ్చకాయల పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రంగ నాయకుల స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతిష్ఠ కార్యక్రమంలో వేదపండితులు పట్టాభిరామయ్య, రామకృష్ణ, పాండురంగయ్య, జోగయ్యశర్మ వివిధ రకాల పూజలు, హోమాలు చేపట్టారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అభయాంజనేయ స్వామి

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్. జంబులదిన్నె, ఉయ్యాలవాడ, ఇంజేడు, సుద్దమల్ల గ్రామాల్లో వెలిసిన ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరిస్వామికి అభిషేకాలు, కుంకుమార్చన, ఆకుపూజతో పాటు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కరశర్మ, అనంతయ్య, కమలేష్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

రుద్రవరం: మండలంలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీ,గోదా సమేత వాసపురం వేంకటేశ్వర స్వామి వారికి శనివారం భక్తులు విశేష పూజలు చేశారు. అర్చకులు ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు నిత్య పూజలు గావించి ప్రత్యేకంగా అలంకరించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సామూహిక కుంకుమార్చనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

తప్పిన ప్రమాదం

దొర్నిపాడు: మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో ముప్పు తప్పింది. ఒక్కసారిగా పెనుగాలులు వీయడంతో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో కాలనీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ మంటలు వ్యాపించాయి. వెంటనే స్థానికులు లైన్‌మెన్ నాగన్నకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోకుండా మంటలను ఆర్పివేయించారు. అనంతరం కాలనీకి విద్యుత్ సరఫరా కొనసాగించారు. లేకపోతే రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు మంటలు వ్యాపించి ఉంటే ప్రమాదం జరిగేదని కాలనీ వాసులు పేర్కొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

నంద్యాల(అర్బన్): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని దివ్యాంగులు, పేదలకు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా, చీరల పంపిణీ చేపట్టారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మస్తాన్‌వలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 50 మంది దివ్యాంగులు, 30 మంది పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. వన్‌టౌన్ ఎస్ఐ ద్వారక, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఎల్లయ్య, రసూల్, జహీరుద్దీన్, హర్షియా, ఆరీఫ్, జగదీష్ పాల్గొన్నారు.

నిబంధనలు పట్టవా?



కదిరిపురం తండాలో ఇంటిపై, స్తంభంపై ఏర్పాటు చేసిన టీడీపీ జెండాలు

చాగలమర్రి: మండలంలోని కదిరిపురం తండాలో టీడీపీ జెండాలు విద్యుత్ స్తంభాలకు, వ్యక్తుల ఇళ్లపై దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. హనుమా నాయక్ ఇంటిపై, గ్రామంలోని పలు స్తంభాలకు పార్టీ జెండాలను ఏర్పాటు చేశారు. శెట్టివీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు గంగుల అవంతికరెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా వీడియో సర్వలేన్స్ టీం సభ్యులు కవరేజ్ చేశారు.

ఎన్‌డీఏ కూటమికి గుణపాఠం చెబుదాం

నంద్యాల(న్యూటౌన్): రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని బలపరిచి ఎన్‌డీఏ కూటమికి గుణపాఠం చెబుదామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి సీపీఐ ఒక ఎంపీ, 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. బాబాఫక్రుద్దీన్, రాధాకృష్ణ, ప్రసాద్, మోటా రాముడు, భాస్కర్, నాగరాముడు, సోమన్న, ఏపీ ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి శివయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

నిర్ణయాత్మక 'శక్తి'

- నంద్యాల మండలంలో మహిళా ఓటర్లే అధికం
- ఎన్నికల్లో కీలకం కానున్న అతివలు
- మొత్తం 43,617 మంది ఓటర్లలో 22,630 మంది వారే..



నంద్యాల(అర్బన్): నియోజకవర్గంలోని నంద్యాల మండలంలో గెలుపు ఓటములను నిర్ణయించే అధికారం మహిళల చేతిలో ఉంది. మండలంలోని భీమవరం మినహా అన్ని గ్రామాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. భీమవరంలో మొత్తం 1,864 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 938, మహిళా ఓటర్లు 926 మంది ఉన్నారు. ఇక అన్ని గ్రామాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు ఉండగా..వీటి పరిధిలో 56 పోలింగ్ కేంద్రాలు ఉండగా 43,617మంది ఓటర్లు ఉన్నట్లు జాబితా విడుదల చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం మండలంలో దాదాపు 4,200 ఓట్లు పెరిగాయి. మొత్తం ఓటర్లలో పురుషులు 20,987 మంది ఉండగా.. మహిళలు 22,630 మంది ఉన్నారు. ఇతరుల విభాగానికి సంబంధించి ఆరుగురు ఉన్నారు. అత్యధికంగా అయ్యలూరు గ్రామంలో 5,424 మంది ఓటర్లు ఉన్నారు. ఈ 15వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. దీంతో ఇంకా ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 14,500 మెజార్టీ లభించింది. కాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. దీంతో ఈ సారి మెజార్టీ మరింత పెరిగే అవకాశముంది.

ఓటరు నమోదుకు మరో అవకాశం



సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 25వ తేదీ వరకూ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తులను పరిశీలించిన తరువాతే వీరిని ఓటర్ల జాబితాలో చేరుస్తాం. అయితే ఓట్ల తొలగింపు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్, నంద్యాల

పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు..

పంచాయతీ	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	మొత్తం ఓటర్లు
పోలూరు	5	1890	1978	3868
మునగాల	1	388	394	782
రాయమాల్పురం	1	572	618	1190
పులిమద్ది	2	743	773	1516
భీమవరం	2	938	926	1864
కొత్తపల్లె	4	1463	1521	2984
బిల్లలాపురం	2	839	845	1684
పెద్దకొట్టాల	7	2016	2483	4499
పాండురంగాపురం	4	1084	1187	2271
చాపిరేవుల	4	1388	1555	2943
పుసులూరు	2	865	881	1746
బ్రాహ్మణపల్లె	1	182	223	405
మిట్నాల	2	772	818	1585
గుంతనాల	1	412	464	876
కానాల	5	2247	2417	4664
హైస్కూల్ కొట్టాల	1	448	470	918
అయ్యలూరు	6	2658	2766	5424
చాబోలు	6	2082	2311	4393
మొత్తం	56	20,987	22,630	43,617

97.89 శాతం పింఛన్ల పంపిణీ

ఉయ్యాలవాడ : మండలంలో ఈ నెల పింఛన్ పంపిణీ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. 3వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయాల వద్ద పంపిణీ ప్రారంభమైంది. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 3,965 పింఛన్‌దారులకు గాను శనివారం మధ్యాహ్నం వరకు 3,846 మంది లబ్ధిదారులకు రూ. 1,14,56,500లు సచివాలయ ఉద్యోగులు అందజేశారు. మొత్తం 97.89 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు పనులు కల్పించాలి

గోస్పాడు: ఉపాధి హామీ పథకం కింద ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు నిర్దేశించిన మేరకు పనులు కల్పించాలని జిల్లా అంబుడ్స్‌మెన్ సురేంద్రకుమార్ తెలిపారు. శనివారం మండలంలోని ఒంటివెలగల గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారం కచ్చితంగా పనులు చేస్తేనే పూర్తిస్థాయి వేతనం అందుతుందని చెప్పారు. రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి కూలీలకు వేతనం రూ.300 చెల్లిస్తారన్నారు. ఏపీఓ నాగజ్యోతి, ఈసీ మహేష్, ఎఫ్ఏ బాలన్న పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి



ఎమ్మెల్యే శిల్పా రవికి తిలకం దిద్దుతున్న వృద్ధురాలు, యువకులతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల టౌన్: ప్రజా సంక్షేమానికి ఐదేళ్లు కృషి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని, కూటమి పొత్తులను కూకటి వేళ్లతో పెకలించి సుస్థిరమైన ప్రభుత్వం కోసం వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీలో కౌన్సిలర్ నారాయణమ్మ, వార్డు ఇన్‌చార్జ్ శ్రీరాములుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించే వలంటీర్ వ్యవస్థపై విషం కక్కుతున్న ప్రతిపక్షాల తీరు దుర్మార్గమన్నారు. నాడు– నేడు ద్వారా నియోజకవర్గంలోనున్న పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్చి చూపామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలను పరిష్కరించామని చెప్పారు. మిర్చి రైతులు తమ దిగుబడిని విక్రయించుకునేందుకు గుంటూరుకు వెళ్లే అవసరం లేకుండా టెక్కే మార్కెట్ యార్డ్‌లో మిర్చి యార్డు ఏర్పాటు చేయించామన్నారు. రైతు సంక్షేమం కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, రెండవ పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య, జేసీఎస్ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, నాయకులు నాగేశ్వరరెడ్డి, మధుగౌడ్, బండపల్లి మద్దిలేటి, ఎరుకలి కృష్ణ, రేవూరి లక్ష్మీదేవి, ఖాజా శ్రీనివాసులు, నాసరి సుంకన్న, బోడెన్న, రాజు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందాం



గంగవరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

శిరివెళ్ల: టీడీపీకి ఓటు వేస్తే జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మనందరి ప్రభుత్వంలో కుల మతాలు వర్గాలు, పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశారని, పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచారని, అలాంటి ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. సంక్షేమాభివృద్ధి విశేష కృషి చేసిన వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఓటు అడిగే అర్హత మాకే ఉందన్నారు. శనివారం గంగరంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతు ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామంలో పథకాల ద్వారా ప్రత్యక్షంగా రూ. 12.59 కోట్లు, పరోక్షంగా మరో రూ.1.40 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. అలాగే రూ. 40 లక్షతో గ్రామ సచివాలయం, రూ. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.10 లక్షలతో మురుగు కాల్వలు నిర్మించామని వివరించారు. 85 మందికి జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేశామని చెప్పారు. ఇంత అభివృద్ధి టీడీపీ పాలనలో జరిగిందా అని స్థానికులను ప్రశ్నించగా.. వారు లేదని సమాధానమిచ్చారు. ఏమి చేశారని టీడీపీ నాయకులు ఓట్ల కోసం గ్రామానికి వస్తారని ప్రశ్నించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరు ప్రతాపరెడ్డి, కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశెట్టి, నాయకులు విజయ భాస్కరెడ్డి, ప్రతాపరెడ్డి, రమణ, శేఖర్, బాలవెంకటరెడ్డి, వంకి హుసేని, దూదేకుల హుసేని, బోయలకుంట్ల, మహదేవపురం సర్పంచ్‌లు జింకల నాగన్న, పెద్దిరమణయ్య పాల్గొన్నారు.

జగనన్న నిరుపేదల పక్షపాతి



శెట్టివీడులో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న గంగుల అవంతికరెడ్డి

చాగలమర్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుపేదల పక్షపాతి అని, అహర్నిశలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడే వ్యక్తి అని ఆయనను రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోదరి గంగుల అవంతికరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శెట్టివీడుతో పాటు మజరాలైన కదిరిపురం, కదిరిపురం తండాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. జెడ్పీటీసీ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కుమార్‌రెడ్డి, బికారిసాహెబ్, రాధికతో కలిసి ఇంటింటికీ తిరిగారు. ఆమె మండలంలో సుమారూ రూ.13.50 కోట్ల మేర అభివృద్ధి పనులు, 1,580 మందికి జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు అందజేసి పక్కా గృహాల నిర్మాణానికి రూ.10 కోట్లకు పైగా మంజూరు చేశారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఎంపీపీ వీరభద్రుడు, సర్పంచ్‌లు గోవిందయ్య, లక్ష్మీబాయి, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు శేషరమేష్, వెంకటరమణ, జి.గణేష్‌రెడ్డి, పగిడాల బాబు, రమణారెడ్డి, రాముడునాయక్, చిన్నరెడ్డి, నరసింహులు, బాషా, శ్రీనివాసులరెడ్డి, మద్దూరు షరీఫ్ పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

నంద్యాల(అర్బన్): విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్ఈ ఉమాపతి తెలిపారు. వేసవిలో విద్యుత్ అంతరాయానికి తావు లేకుండా చూడాలన్నారు. స్థానిక డీఈ కార్యాలయంలో శనివారం డివిజన్ స్థాయి ఏడీఈలు, ఏఈలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని చెప్పారు. లోఓల్టేజీ ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిల విషయంలో నిర్లక్ష్యం కూడదని, సకాలంలో బిల్లులు వసూలయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ రమణారెడ్డి, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

కలసికట్టుగా వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం



ఎల్లావత్తులలో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

రుద్రవరం: పార్టీలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు కలసికట్టుగా కృషి చేసి వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపిద్దామని జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కోటకొండ,బీరవోలు,ఎల్లావత్తుల,శ్రీరంగాపురం తదితర గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే పక్కన పెట్టాలని సూచించారు. నెల రోజుల పాటు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల సాయం, చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి వివరించి ఇలాంటి పాలన కొనసాగాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించాలని కోరాలని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో 88 శాతం రోడ్లు వేశామని,వలంటీర్ వ్యవస్థ ద్వారా అందించిన సేవలను తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ మార్కెట్‌యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గోపిరెడ్డి పుల్లారెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి,తిరుపతిరెడ్డి,మోహన్ పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం



గుంప్రమాన్‌దిన్నెలో ప్రచారం చేస్తున్న గంగుల సారికారెడ్డి

శిరివెళ్ల: జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి అన్నారు. శనివారం గంప్రమాన్‌దిన్నె పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను మహిళల పేరు మీద అమలు చేసి జగనన్న మనకు పెద్ద పీట వేశారన్నారు. ప్రతి పథకం మహిళల పేరిట అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పొదుపు సంఘాలకు రుణమాఫీ అయిందన్నారు. గతంలో చంద్రబాబు హామీలు అటకెక్కించారని మండిపడ్డారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచు తలారి జానకీదేవి, నాయకులు చిన్న ఉశేనిరెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి, శివలింగారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

నంద్యాల(అర్బన్): మండలంలోని చాబోలు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకులు నాగనందిరెడ్డి, తిమోతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి శిల్పామోహన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన పోచా బ్రహ్మానందరెడ్డి, శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో యెహాన్, రవి, ప్రతాప్, మోసే పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

నంద్యాల(సిటీ): జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని లేబర్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో చైల్డ్ లేబర్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారన్నారు. 5–18 సంవత్సరాలలోపు వయస్సు గల బాల బాలికలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పోలీసు, విద్య, జ్యుడిషియల్ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు.

సంక్షిప్తం

నంద్యాల ఈఓఆర్‌డీగా వెంకటేశ్వరరావు

నంద్యాల(అర్బన్): నంద్యాల మండల ఈఓఆర్‌డీగా వెంకటేశ్వరరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఉయ్యాలవాడ ఈఓఆర్‌డీగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. నంద్యాలలో పని చేస్తున్న మహీధర్‌రెడ్డి ఉయ్యాలవాడకు బదిలీ అయ్యారు.

దరఖాస్తు చేసుకోండి

నంద్యాల(అర్బన్): పదవ తరగతి పరీక్షలు రాసి పాలిసెట్ 2024కు సిద్ధమవుతున్న విద్యార్థులు స్థానిక ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ దరఖాస్తుకు ఆఖరు తేదీని 5 నుంచి 10వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందన్నారు. వివరాలకు సెల్ : 8096951438, 8099177147 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వలంటీర్ రాజీనామా

ఉయ్యాలవాడ : మాయలూరు గ్రామ వలంటీర్ బండారు సురేష్ రాజీనామా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు శనివారం తెలిపారు. ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామా పత్రం అందజేశారని చేశారని, ఆమోదం కోసం ఎంపీడీఓకు పంపామని చెప్పారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

నంద్యాల(వ్యవసాయం): భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో పార్లమెంటరీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరత మాత, శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు నివాళులర్పించారు.

పెద్దకంబలూరులో వైద్య శిబిరం

రుద్రవరం: మండలంలోని పెద్దకంబలూరు గ్రామ సచివాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శి షాహినూరు ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు శివమోహన్,శివాణి 407 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.

సంక్షేమ పథకాలు తెచ్చింది చంద్రబాబే

నంద్యాల(అర్బన్): టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు తెచ్చింది చంద్రబాబేనని ఆయన సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. స్థానిక ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా అటవీ సంపద తరలిస్తే చర్యలు



సాయిబాబానగర్‌లోని కలపను తరలిస్తున్న అటవీశాఖ అధికారులు

నంద్యాల(సిటీ): సరైన అనుమతులు లేకుండా అటవీ సంపదను తరలిస్తే చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ అనురాగ్ మీనన్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని సాయిబాబనగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన అటవీ కలపను ఫారెస్టు అధికారులు గుర్తించారు. స్థానికుల సమాచారంతో నంద్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించి రూ.20వేలకు పైగా విలువైన పట్టుడు కర్రలు, దోమతెర కర్రలు స్వాధీనం చేసుకున్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సాయిబాబనగర్ ప్రాంతంలో వదిలిన కలపను స్వాధీనం చేసుకుని గాజులపల్లె డిపోకు తరలించి కేసు నమోదు చేశామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని కలపను పరిరక్షించేందుకు ప్రత్యేక బేస్ క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. తనిఖీల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జాకీర్‌హుస్సేన్, హైమావతి, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.